సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 292 పేజీలు: 8 శుక్రవారం 7-3-2025 వెల: 5/రూ -

# ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లుకు కూడా గ్రీన్‌సిగ్నల్

- కోర్ అర్బన్ ఏరియాగా ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం
- అక్కడి నుంచి ట్రిపుల్ ఆర్‌కి 2 కి.మీ. వరకు ఫ్యూచర్ సిటీ ఏరియా
- మిగిలిన ప్రాంతం అంతా గ్రామీణ తెలంగాణ
- 56 గ్రామాలతో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ ఏరియా ఏర్పాటు
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి బోర్డు
- 10,954 రెవెన్యూ గ్రామాలకు మళ్లీ గ్రామ పరిపాలన అధికారులు
- కేబినెట్ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం



హైదరాబాద్: ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. స్థానిక సంస్థల్లో, విద్యారంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే మరో ముసాయిదా బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం

- మిగతా 2వ పేజీలో




# హార్డ్‌వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేయాలి

## భవిష్యత్తును ముందే ఊహించి నిర్ణయాలు

- 30 ఏళ్లనాడే సంస్కరణలు తెచ్చా.. అభివృద్ధిపై మక్కువతోనే ఒక్కోసారి ఓడిపోయా
- రిపబ్లిక్ ప్లీనరీ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- 2047నాటికి ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారత్

మిగతా 2లో

న్యూఢిల్లీ, : ప్రపంచంలోనే అమరావతిని మోడల్ రాజధానిగా నిర్మిద్దామనే కృతనిశ్చయంతో ఉన్నానని, అదే ఆకాంక్షతో ఏంజెల్ క్యాపిటల్‌కు శ్రీకారం చుట్టానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అభివృద్ధి అంశాలపై తనకున్న మక్కువతోనే కొన్ని సందర్భాల్లో ఓటమి పాలయ్యానని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరుతుందని, ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నంబర్ వన్ స్థానంలో ఉంటారని ఆయన ఆకాంక్షించారు. గురువారం ఢిల్లీలో 'లిమిట్‌లెస్ ఇండియా' అనే అంశంపై రిపబ్లిక్ టీవీ నిర్వహించిన సమ్మిట్‌లో చంద్రబాబు మాట్లాడారు. "అమరావతి



# అమెరికాలో భారతీయులకు మరో గండం!

1.35 లక్షల మందికి స్వీయ బహిష్కరణ ముప్పు
హెచ్-1బీ వీసాదారుల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం

2లో



# త్వరలో మన ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ
దేశంలో ఆర్థిక ప్రగతికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి
ప్రజలపై, నూతన ఆవిష్కరణలపై భారీగా పెట్టుబడులు పెట్టాలి
ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తుకు బ్లూప్రింట్



# ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత

- ప్రమాదం జరుగుతుందని తెలిసీ సొంత లాభం కోసం పనులు: కేటీఆర్

హైదరాబాద్, : శ్రీశైలం కుడి గట్టు కాలువ సొరంగం (ఎస్ఎల్‌బీసీ టన్నెల్)లో జరిగిన దుర్ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా పనులు చేపట్టిందని విమర్శించారు. గురువారం ఎక్స్‌లో ఆయన పోస్ట్ పెడుతూ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ నిపుణులు ఇచ్చిన రెండు నివేదికలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ సొంత లాభం కోసం టన్నెల్ పనులు కొనసాగించి ఎనిమిది మంది కార్మికులను బలితీసుకుందని ఆరోపించారు. నిపుణులు గుర్తించిన ప్రాంతంలోనే ప్రస్తుతం ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనిపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సర్కార్ ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్‌నాలెడ్జ్ (టాస్క్) కు

2లో

# ఏపీ సమస్యలపై పార్లమెంట్‌లో గట్టిగా గళం వినిపించాలి

- పార్టీ ఎంపీలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ దిశానిర్దేశం
- పోలవరం నీటి నిల్వ ఎత్తు తగ్గింపు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలపై సమావేశంలో చర్చ
- మిర్చికి మద్దతు ధర, వన్ నేషన్.. వన్ ఎలక్షన్, కొత్త మెడికల్
- కాలేజీల ప్రైవేటీకరణ సహా పలు అంశాలపై దిశానిర్దేశం
- వీటన్నింటిపైనా ఎక్కడా రాజీ లేకుండా పోరాడాలని ఎంపీలకు వైఎస్ జగన్ మార్గనిర్దేశం
- నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా చొరవ చూపాలని ఎంపీలకు సూచన

2లో



అమరావతి: రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని.. పార్లమెంటు ఉభయ సభల్లో రాష్ట్ర సమస్యలపై గట్టిగా గళం వినిపించాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 10వతేదీ నుంచి పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రస్తావించాల్సిన అంశాలపై పార్టీ ఎంపీలకు వైఎస్ జగన్ మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరంలో గరిష్ఠ నీటి మట్టం 45.72 మీటర్లలో 194.6 టీఎంసీలను



# ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేది బీజేపీనే

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ దుష్ప్రచారాన్ని జనం పట్టించుకోలేదు
- మంత్రులకు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారు
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్,: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేసినా ప్రజలు పట్టించుకోలేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా, తమపై ఎదురుదాడి చేశారని మండిపడ్డారు. పదేళ్లు తామే అధికారంలో ఉంటామని చెప్పిన కాంగ్రెస్ మంత్రులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారని విమర్శించారు. 'ఇది రెఫరెండమా..? కాదా..? రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతనా..?' అన్నది కాంగ్రెస్ ఆత్మ విమర్శ చేసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా గురువారం

# ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లుకు కూడా గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుదీర్ఘంగా సమావేశమైన రాష్ట్ర కేబినెట్ ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశానంతరం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు విలేకరులకు వెల్లడించారు.



### చిక్కులు తలెత్తకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లు

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీల వర్గీకరణ చేపట్టడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ గత నెల 3న సమర్పించిన తొలి విడత సిఫారసులపై వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయని పొంగులేటి తెలిపారు. ఈ విజ్ఞప్తులను పరిష్కరించిన అనంతరం తాజాగా కమిషన్ సమర్పించిన నివేదికను బిల్లు రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా బిల్లును రూపొందించామన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు కొత్త బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో.. 37 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2017లో సభలో ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్టు పొన్నం ప్రభాకర్ వివరించారు.

### ఇక 3 సెక్టార్లుగా రాష్ట్రం!

'రాష్ట్రాన్ని మూడు సెక్టార్లుగా విభజించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపలి ప్రాంతాన్ని కోర్ అర్బన్ ఏరియాగా, అక్కడి నుంచి ట్రిపుల్ ఆర్ రోడ్డుకు ఆవల 2 కి.మీల బఫర్ జోన్ వరకు ఫ్యూచర్ సిటీగా, మిగిలిన ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా విభజించాలని నిర్ణయించాం. రూరల్ తెలంగాణ పరిధిలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు రావు. 7 మండలాల్లోని 56 గ్రామాలతో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ ఏరియా (ఎఫ్‌సీడీఏ)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. నాగార్జునసాగర్, శ్రీశైలం హైవేల మధ్య ఉన్న 30 కి.మీల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నాం. హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకి బదిలీ చేశాం. ఫ్యూచర్ సిటీ కోసం 90 పోస్టులను ఆమోదించాం.

### హెచ్ఎండీఏ పరిధి విస్తరణ

హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డుకు 2 కి.మీల బఫర్ జోన్ వరకు పొడిగించాం. 11 జిల్లాల్లోని 104 మండలాలు, 1,355 గ్రామాలకు హెచ్ఎండీఏ పరిధి విస్తరించింది. కొత్తగా 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తాయి..' అని పొంగులేటి తెలిపారు.

### సెర్ప్, మెప్మా విలీనం

'కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద రూపొందించిన పాలసీ%-%2025ని కేబినెట్ ఆమోదించింది. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళల ఆర్థికాభివృద్ధికి అందించిన సహకారాన్ని మళ్లీ కొత్త పాలసీతో పునరుద్ధరిస్తాం. మహిళా స్వయం సహాయక సంఘాలు ఒకే గొడుగు కింద ఉండాలనే ఉద్దేశంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లను ఒకే సంస్థగా విలీనం చేయాలని నిర్ణయించాం. ఇందిరా మహిళా శక్తి సంఘాల మహిళల రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 65 ఏళ్లకు పొడిగించడంతో పాటు సభ్యులుగా చేరేందుకు కనీస వయస్సును 18 నుంచి 15 ఏళ్లకు కుదించాం..' అని మంత్రి చెప్పారు.

### 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

'తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకోసం తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ 1987ను సవరించాలని నిర్ణయించాం. తెలంగాణ పర్యాటక పాలసీ%-%2025ని మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక కేంద్రాల అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నాం.

# హార్డ్‌వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజధానికి రైతులే యజమానులు. అయితే, 2019 ఎన్నికల్లో మేం ఓడిపోయి వైసీపీ అధికారంలోకి రావడంతో అమరావతిలో పురోగతి నిలిచిపోయింది. అమరావతిని అప్పటి ప్రభుత్వం ఛిద్రం చేసి రైతులను ఇబ్బంది పెట్టింది. నన్ను అక్రమంగా అరెస్టు చేయించింది. నా అరెస్టుకు వ్యతిరేకంగా దేశంలోని అనేక రాష్ట్రాలు స్పందించాయి. ప్రపంచవ్యాప్తంగా 60దేశాల్లోని తెలుగు ప్రజలు మద్దతుగా నిలిచారు. సుమారు 53 రోజుల పాటు నిరసనలు తెలిపారు. నేను ఏపీకి అందించిన అభివృద్ధి, సంక్షేమాలను గుర్తించడం వల్లే వారు సంఘీభావంగా ముందుకొచ్చారు. ఇరవై ఐదేళ్ల క్రితం హైదరాబాద్‌లో ఐటీ విప్లవం తెచ్చాను. ఆర్థిక సంస్కరణలను 30 ఏళ్ల క్రితమే అమలుచేశాను. నా విధానాలతో విదేశాలకెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్న తెలుగు వారంతా గత ఎన్నికల్లో కూటమి వెంట నిలిచి గెలిపించారు" అని చంద్రబాబు తెలిపారు. ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకెళితే ప్రజలెప్పుడూ అండగా నిలుస్తారన్నారు. నేషన్ ఫస్ట్.. విధానంపై ప్రజలందరూ ఆలోచించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇంకా ఏమన్నారంటే.. "దేశ భవిష్యత్తుకు యువతే పెట్టుబడి. హార్డ్‌వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేయాలి. గతంలో నేనే 'మీ సేవ'. 'ఈసేవ'లను తీసుకొచ్చాను. ప్రస్తుతం.. వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టాను. రాబోయే 10–15 ఏళ్లలో భారత్ నైపుణ్యాలు, సేవారంగాల్లో ప్రపంచవ్యాప్తంగా ఆధిపత్యం చెలాయించనుంది. దీనికోసం ప్రతికూల ఆలోచనలు పక్కనపెట్టి... ప్రతిఒక్కరూ సానుకూల (పాజిటివ్) ఆలోచనలతో ముందుకెళ్లాలి. ప్రస్తుతం.. ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశానికి వెళ్లినా అక్కడ మన దేశ ప్రజలు కనిపిస్తారు" అని చంద్రబాబు తెలిపారు. దేశంలో దృష్టి సారించాల్సిన ప్రధాన మూడు రంగాలేమిటని అడిగిన ప్రశ్నకు చంద్రబాబు వివరంగా జవాబిచ్చారు. "మొదటి ప్రాధాన్యం ఐటీ నుంచి ఏఐకు మళ్లడం. ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు ఏఐ అవసరమని చెబుతున్నాను. అయితే, ఏఐ వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. వాటిని అరికట్టి సరైన మార్గంలో వెళ్లగలిగితే ఏఐ ఎన్నో అద్భుతాలు చేయగలదు. ఇక.. రెండోది గ్రీన్ ఎనర్జీ. భవిష్యత్తు తరాలకు ఇదెంతో అవసరం. మూడోది మానవ వనరులు. ఇందులో మనం ఎంత అభివృద్ధి చెందితే, దేశం అంత ఎత్తుకు ఎదుగుతుంది" అని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి దేశంలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే ఉంటారని పేర్కొన్నారు. ప్రపంచంలో మరే దేశానికీ ఇంతటి అవకాశం, అదృష్టం లేవన్నారు.

# ఏపీ సమస్యలపై పార్లమెంట్‌లో గట్టిగా గళం వినిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిల్వ చేసేలా ప్రాజెక్టును పూర్తి చేస్తేనే రాష్ట్ర ప్రజలకు ఫలాలు పూర్తి స్థాయిలో అందించవచ్చని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాంటి ప్రాజెక్టులో నీటి నిల్వ ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించడమన్నది రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతమన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసే ఎత్తు తగ్గింపుపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణమన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా, మన ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్నా టీడీపీ ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సమావేశంలో ఎంపీలు వైఎస్ జగన్ దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లేందుకు తాము వెనకాడటం లేదని.. టీడీపీ ఎంపీలతో కలసి ప్రధాని సహా సంబంధిత కేంద్ర మంత్రులను కలవాలని కూడా ప్రతిపాదించామని.. కానీ టీడీపీ ఎంపీలు ముందుకు రాలేదని వైఎస్సార్ సీపీ పార్లమెంట్ సభ్యులు వెల్లడించారు. పోలవరంలో నీటిని నిల్వ చేసే ఎత్తు విషయంలో రాష్ట్రం తరఫున పార్లమెంట్‌లో గట్టి పోరాటం చేయాలని.. ఈ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని ఎంపీలను వైఎస్ జగన్ ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకోవాలని, సంస్థ ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పార్టీ ఎంపీలను వైఎస్ జగన్ ఆదేశించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ జరుగుతోందని.. దీనివల్ల ఉత్తరాదిలో లోక్‌సభ స్థానాలు పెరిగినట్లుగా దక్షిణాదిలో పెరగవని ప్రచారం సాగుతోందని సమావేశంలో ఎంపీలు ప్రస్తావించారు. దీనిపై వైఎస్ జగన్ స్పందిస్తూ.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటులో ప్రస్తావించాలని సూచించారు. 'వన్ నేషన్... వన్ ఎలక్షన్'పై ఈ సమావేశాల్లో చర్చకు వచ్చే అవకాశం ఉందని ఎంపీలు తెలిపారు. ఒకేసారి కేంద్రం, రాష్ట్రంలో జరిగే ఎన్నికలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలని ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని, మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు కూడా ఆ తర్వాత బ్యాలెట్ విధానానికి మళ్లిన విషయాన్ని వైఎస్ జగన్ గుర్తు చేశారు. నిరుపేదలకు వైద్య సదుపాయాలను చేరువలో అందుబాటులోకి తెచ్చేందుకు వైఎస్సార్ సీపీ హయాంలోప్రభుత్వ ఆధ్వర్యంలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని మొదలు పెట్టగా.. వాటిలో పూర్తయిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే దిశలో చంద్రబాబు సర్కారు చేస్తున్న యత్నాలపై సమావేశంలో ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు.

# త్వరలో మన ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు

న్యూఢిల్లీ: భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు (రూ.435.17 లక్షల కోట్లు) చేరుకోవడం ఇక ఎంతోదూరంలో లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. దేశంలో ఆర్థిక ప్రగతికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రజలపై, ఆర్థిక వ్యవస్థపై, నవీన ఆవిష్కరణలపై భారీగా పెట్టుబడులు పెట్టాలని భాగస్వామ్యపక్షాలకు పిలుపునిచ్చారు. ఆర్థిక వృద్ధికి, ఉద్యోగాల సృష్టికి పెట్టుబడులు అత్యంత కీలకమని వివరించారు. 'బడ్జెట్ అనంతరం ఉద్యోగాలు, ఉపాధి కల్పన'పై బుధవారం జరిగిన వెబినార్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. 2014 నుంచి తమ ప్రభుత్వం 3 కోట్ల మంది యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చిందని అన్నారు. దేశవ్యాప్తంగా 1,000 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయాలని, ఐదు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2015 నుంచి 2025 దాకా ఇండియా ఆర్థిక వ్యవస్థ 66 శాతం వృద్ధి చెందినట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నివేదిక వెల్లడించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 3.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని హర్షం వ్యక్తంచేశారు. వెబినార్‌లో ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

### సరైన దిశలో సరైన పెట్టుబడులు

"ప్రపంచంలోని అత్యున్నత ఆర్థిక వ్యవస్థలను మనం అధిగమించాం. ఇండియా త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం తథ్యం. ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టాలంటే సరైన దిశలో సరైన పెట్టుబడులు పెట్టడం అత్యంత కీలకం. ఇందుకోసం కేంద్ర బడ్జెట్‌లో పలు ప్రతిపాదనలు చేశాం. వాటిని అమలు చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. భాగస్వామ్యపక్షాలన్నీ ఇందులో పాలుపంచుకోవాలి.

విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాం. ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తుకు బ్లూప్రింట్‌గా నిలుస్తుంది. మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ప్రజలు, ఆర్థికం, నవీన ఆవిష్కరణలపై పెట్టుబడులకు సరిసమాన ప్రాధాన్యం ఇస్తున్నాం. యువతలో ప్రాక్టికల్ స్కిల్స్ పెంచడానికి, నూతన అవకాశాలు కల్పించడానికి 'పీఎం ఇంటర్న్‌షిప్ పథకం' ప్రవేశపెట్టాం. పరిశ్రమ వర్గాలు సైతం ఈ పథకంలో భాగస్వామిగా మారాలి. ఈ ఏడాది బడ్జెట్‌లో అదనంగా 10 వేల మెడికల్ సీట్లు ప్రకటించాం. రాబోయే ఐదేళ్లలో కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.ఇండియా పర్యాటక రంగంలో ఉద్యోగాల కల్పనకు ఎన్నో అవకాశాలున్నాయి. అందుకే ఈ రంగానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టేటస్ కల్పించాలని నిర్ణయం తీసుకున్నాం. దేశ జీడీపీలో 10 శాతం సమకూర్చగల సత్తా పర్యాటక రంగానికి ఉంది. దేశంలో 50 ప్రాంతాలను అద్భుతమైన పర్యాటక క్షేత్రాలుగా అభివృద్ధి చేయబోతున్నాం. అక్కడి హోటళ్లకు ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తాం. దీనివల్ల టూరిజం అభివృద్ధి చెందడంతోపాటు స్థానిక యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

జనాభా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ చాలా కీలకం. ఇందులో భాగంగా అర్బన్ చాలెంజ్ ఫండ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయించాలని నిర్ణయించాం. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ కోసం ప్రైవేట్ రంగం.. ప్రధానంగా రియల్ ఎసేట్ట్ చొరవ తీసుకోవాలి. దేశ ఆర్థిక ప్రగతిలో కృత్రిమ మేధ పాత్ర ఎంతో కీలకం. అందుకే ఏఐ ఆధారిత విద్య, పరిశోధనల కోసం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాం. ఏఐ కెపాసిటీని అభివృద్ధి చేయడానికి నేషనల్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ను ఏర్పాటు చేయబోతున్నాం" అని ప్రధాని మోదీ వివరించారు.

# ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేది బీజేపీనే

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. గెలిచిన అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు రాకేశ్‌రెడ్డి, సూర్యనారాయణగుప్తాతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టమైందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో తాము మరికొంత కష్టపడి ఉంటే మరిన్ని ఎంపీ సీట్లు వచ్చేవని చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ప్రజల ఆశలపై నీళ్లు చల్లాయని విమర్శించారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం అభినందనీయమన్నారు. 37 శాతం మంది బీజేపీకి మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల పనికిరాని మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అవకాశవాదంతో ఒకరితో ఒకరు కలిసిన చరిత్ర ఆ పార్టీలదని మండిపడ్డారు. తమకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని కాంగ్రెస్ ఆరోపిస్తే అది ప్రజలను అవమానించినట్లేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము ఓడిపోయిన ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడమే ప్రస్తుత ఎజెండా అని కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి అద్వితీయ మద్దతు ఇచ్చి ఆశీర్వదించారని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య కష్టపడి పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలను చూసి గర్వపడుతున్నానని మోదీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా గెలిచిన మల్క కొమురయ్య, అంజిరెడ్డిలను అభినందించారు. బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ శనివారం హైదరాబాద్ రానున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంపై ఆయన సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడిపై త్వరలో ప్రకటన వెలువడవచ్చని ప్రచారం జరుగుతోంది. దీంతో, బన్సల్ కొంతమంది సీనియర్ నాయకుల అభిప్రాయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# అమెరికాలో భారతీయులకు మరో గండం!

న్యూఢిల్లీ, మార్చి 6: అమెరికాలో లక్షలాది మంది భారతీయులు ప్రస్తుతం స్వీయ బహిష్కరణ ముప్పును ఎదుర్కొంటున్నారు. గతంలో హెచ్–4 వీసాపై అమెరికాకు మైనర్లుగా వలస వెళ్లిన వీరికి ఇప్పుడు 21ఏళ్ల వయసు రావడంతో ఆందోళన మొదలైంది. అమెరికా ఇమిగ్రేషన్ చట్టాల ప్రకారం ఇకపై వీరంతా హెచ్–1బీ వీసాదారులైన తల్లిదండ్రులపై ఆధారపడిన వారిగా అర్హత కోల్పోతారు. హెచ్–1బీ వీసాదారుల పిల్లలు డిపెండెంట్ వీసాతో అమెరికాకు వెళ్లే అవకాశం ఉంది. వారికి 21 సంవత్సరాల వయసు వచ్చేవరకూ ఈ వీసా అమలులో ఉంటుంది. ఆ తర్వాత వీరు మరో వీసా హోదాకు మారడానికి రెండేళ్ల గడువు ఉండేది. అయితే ఇటీవల ఇమిగ్రేషన్ విధానంలో వచ్చిన మార్పులు వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయి. ఈ నేపథ్యంలో సరళమైన వీసా విధానాలున్న కెనడా, యూకే తదితర దేశాలకు వలస వెళ్లేందుకు పలువురు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. గ్రీన్‌కార్డు దరఖాస్తుల్లో బ్యాక్‌లాగ్ భారీగా ఉండటం కూడా భారతీయ వలసదారులపై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. 2023 మార్చి నాటికి డిపెండెంట్ వీసా గడువు ముగింపు దశకు చేరుకున్న భారతీయుల పిల్లలు దాదాపు 1.35 లక్షల మంది వరకూ ఉన్నారు.


# మధ్యభారత రాష్ట్రాలకే లాభం

**నియోజకవర్గాల పునర్విభజనతో**

**వాటికి మాత్రమే ప్రయోజనం**

**ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకూ నష్టమే**

**కాంగ్రెస్ ఎంపీ మనీశ్‌తివారీ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, మార్చి 6: ప్రస్తుతం అమలులో ఉన్న 'ఒక వ్యక్తి–ఒక ఓటు–ఒకే విలువ' సూత్రం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలే కాక, ఉత్తరాది రాష్ట్రాలు కూడా నష్టపోతాయని.. జనాభా నియంత్రణలో వెనకబడిన మధ్యభారత రాష్ట్రాలే దీనివల్ల ఎక్కువగా లబ్ధి పొందుతాయని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభతోపాటు రాజ్యసభలో సైతం దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల సీట్ల శాతం తగ్గుతుందని.. కాబట్టి, నియోజకవర్గాల పునర్విభజనకు కొత్త సూత్రాన్ని రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ దక్షిణాది రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సమయంలో.. దక్షిణాదికే కాక ఉత్తరాదికీ నష్టం జరుగుతుందంటూ మనీశ్ తివారీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "ఉదాహరణకు.. ప్రస్తుతం పంజాబ్‌కు 13 సీట్లు, హరియాణాకు 10 సీట్లు ఉన్నాయి. జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే పంజాబ్, హరియాణాకు కలిపి 18 సీట్లే మిగులుతాయి. లోక్‌సభలో పెరిగే మొత్తం సీట్లతో పోల్చితే.. సభలో వారి వాటా మరింతగా తగ్గిపోతుంది. ఏ రకంగా చూసినా ఆ రాష్ట్రాల ప్రాముఖ్యం తగ్గిపోతుంది" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "సీట్ల సంఖ్య విషయంలో హరియాణాతో సమానంగా ఉండడాన్ని పంజాబ్ అంగీకరిస్తుందా? తమ సీట్ల సంఖ్య యథాతథంగా ఉండడాన్ని హిమాచల్ ప్రదేశ్ ఒప్పుకొంటుందా? జమ్ముకశ్మీర్ తన సీట్ల సంఖ్య స్వల్పంగా ఆరు నుంచి తొమ్మిదికి పెరగడాన్ని ఆమోదిస్తుందా?" అని మనీశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. "ఈ మొత్తం ప్రక్రియలో లబ్ధి పొందేది మధ్యభారత రాష్ట్రాలే. జనాభా నియంత్రణలో వెనకబడినందున.. వాటి పార్లమెంటు సీట్ల సంఖ్యలో పెరుగుదల ఉంటుంది.

3

సామాన్యుడి ఆయుధం

ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రకాశం - బాపట్ల

శుక్రవారం 7-3-2025

# అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

## భూపరిహారం అందించి ఆదుకోవాలి.

## బైపాస్ రోడ్డు పనులు సాగేలా చొరవ తీసుకోవాలి

## రైతులు, గృహ యజమానులకు పరిహారం అందించాలి

కనిగిరి అస్త్రం ప్రతినిధి: ప్రజలు ఓట్లు వేశారు ఎమ్మెల్యేగా గెలుపొందాము అసెంబ్లీకి వెళ్ళాము వచ్చాము అనే నేటి పరిస్థితుల్లో నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో గలం విప్పుతూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. అసెంబ్లీ సమావేశాల్లో రెండవ రోజు తన గళం విప్పి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సమావేశంలో వివరించారు.మైదుకూరు సింగరాయకొండ 167బి హైవే రోడ్డులో భూసేకరణ సమయంలో ప్రభుత్వ భూమి కింద నిర్ణయించి జీరో అవార్డు ఇవ్వడం జరిగిందని.వాస్తవ పరిస్థితుల దృష్ట్యా అక్కడ పట్టదారులు ఉన్నారు. కానీ యజమానులకు భూ పరిహారం అందచేయలేదని. దీంతో పట్టదారులు అంగీకరించక పోవడంతో హైవే రోడ్డు పనులకు ఇబ్బందిగా మారిందన్నారు. బెంగళూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే 5.4జి లో గుంతచెన్నంపల్లి లో ఇదేవిధంగా రైతులకు పరిహారం ఇవ్వకుండా అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్కడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆటంకం ఏర్పడిందన్నారు.ఏర్పేడు - హైదారాబాద్ 565 హైవే బైపాస్ రోడ్డు 2014లో టెండర్ పిలవడం జరిగిందని. ఇక్కడ పట్టదారులకు భూపరిహారం చెల్లించక పోవడం వలన అక్కడ ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఊళ్ళపాలెం- వేములపాడు రోడ్డు 2021లో టెండర్ పిలిచారు కానీ ఇంత వరకు భూ సేకరణ చేపట్టలేదని, తిరిగి కొన్ని సంవత్సరాల తరువాత నిర్మాణం చేపట్టేందుకు వచ్చిన కాంట్రాక్టర్ ముందుకురాగా భూ పరిహారం అందించన కారణంగా పట్టాదారులు రోడ్డు నిర్మాణ పనులకు అంగీకారం తెలుపలేదన్నారు.నడికుడి - శ్రీ కాళహస్తి రైలు మార్గంలో కనిగిరి మండలం పేరంగుడిపల్లి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టేందుకు అక్కడ ఏడు గృహాలు ఏర్పాటు చేసుకొని ఉన్నా వారికి ఆ రెవెన్యూ అధికారులు ఎలాంటి నిర్మాణాలు లేవు అని ప్రభుత్వానికి సరియైన



నివేదిక ఇవ్వకపోవడంతో భూపరిహరం చెల్లించని కారణంగా కాలనీ వాసులు ఖాళీ చేయక పోవడంతో పనులకు ఆటంకం ఏర్పడిందని, రైతులకు న్యాయం చేయకపోతే కనిగిరి నియోజకవర్గంలో హైవే నిర్మాణ పనులు అన్నీ ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, కావున రెవెన్యూ మంత్రి చొరవ తీసుకొని న్యాయం చేయాలని సమావేశంలో ఆయన కోరారు.



# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

## జగన్ తీరుపై మండిపడ్డ జనసైనికులు

చీమకుర్తి అస్త్రం ప్రతినిధి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్ దిష్టిబొమ్మను జనసైనికులు దహనం చేసి నిరసన వ్యక్తం గురువారం. సాయంత్రం చీమకుర్తి జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరు సమావేశం నిర్వహించారు. అనంతరం జనసేన కార్యాలయం వద్ద నుంచి చీమకుర్తి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి జగన్ దిష్టిబొమ్మని జన సైనికులు అందరూ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ బాబు,సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు, చీమకుర్తి మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్, టౌన్ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, మండల ఉపఅధ్యక్షులు ముత్యాల సురేష్, పార్టీ నాయకులు, షేక్ యాసిన్ ,జొన్నలగడ్డ కోటి, ధర్నాసి చందు, తాటికొండ వాసు బాబు, సుంకర మురళి, మావిళ్ళ వెంకట్రావు, వాడపల్లి కోటేశ్వరరావు, చలవాది చంద్రశేఖర్, ఇంగిశెట్టి బ్రహ్మయ్య, ఇజ్జగిరి ఘన, వెలుగు రాజేష్, పడిదప్పు వెంకట్రావు, పాల్గొన్నారు.

# స్వల్ప పెట్టుబడితో అధిక ఆదాయం పొందాలి

## వ్యవసాయ శాఖ ఏడి వెంకటరమణ



చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : వరి లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు చేయడం వలన తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చునని కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎగ్గోని వెంకటరమణ తెలిపారు, చంద్రశేఖరపురం మండలంలోని రేగుల చిలక గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యాప్- పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఏడీఏ వెంకటరమణ మాట్లాడుతూ గ్యాప్ పొలంబడిలో భాగంగా వరిలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను అనుసరిస్తూ సాగు చేయడం వలన రైతులకు ఖర్చు తగ్గి నికర ఆదాయం మిగులుతుందని తెలిపారు. పురుగు నష్ట పరిమితి మించినప్పుడు మాత్రమే సూచించిన పురుగు మందులను సూచించిన మోతాదులో పిచికారి చేయడం వలన ధాన్యంలో పురుగుమందు అవశేషాలు లేకపోవడం వలన రైతులకు స్కోప్ ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ధ్రువీకరణ పత్రం వలన అంతర్జాతీయ మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువ కు ధాన్యాన్ని అమ్ముకోవచ్చని తెలిపారు. అనంతరం కాండంతొలుచు పురుగు జీవిత చక్రాన్ని, వివిధ దశలలో నష్టపరచు విధానాన్ని పాటించవలసినటువంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించారు, అనంతరం గ్రూపుగా ఏర్పడిన రైతులు వరి పొలంలోకి వెళ్లి పంటను పరిశీలించి వారు గమనించిన అంశాలను మరలా సమావేశంలో చర్చించుకోన్నారు. మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ వరి పంటలో మిత్ర పురుగులు శత్రు పురుగుల పై రైతులకు అవగాహన కల్పించారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి శైలజ మాట్లాడుతూ రైతులు పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరించారు. పురుగు మందులు పిచికారి చేసిన తరువాత ఇంటికి వచ్చిన వెంటనే చేతులు కాళ్లు శుభ్రంగా కడుక్కొని స్నానం చేసిన తరువాత మాత్రమే ఇంటిలోకి వెళ్లడం గాని భోజనం చేయడం గాని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వెండిదండి చిరంజీవి రెడ్డి పొలంబడి రైతులు పాల్గొన్నారు.





# ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు

చంద్రశేఖరపురం : అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లిలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట వేడుకలలో భాగంగా గురువారం గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో మేళతాళాలతో వేద పండితుల మంత్రోచ్చరణతో భగవత్ ప్రార్థన విష్వక్సేన పూజ పుణ్యాహవచనం రక్షాబంధనం ఆచార్య యజమాని దీక్షాస్వీకరణం అజస్ర దీపారాధనం మృత్సంగ్రహణం మేదినీపూజ అంకురారోపణం నివేదన మారుతి తీర్థప్రసాద వినియోగము పూజా వైభవంగా నిర్వహించారు.వేద పండితులు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన ఆలయ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా పూజా కార్యక్రమంలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఇన్చార్జి ఎంపీడీవో గా ఎల్ బ్రహ్మయ్య

చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం మండల ఇన్చార్జి ఎంపీడీవో గా పామూరు ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 7-3-2025

# పర్యాటక ఆకర్షణగా సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ: ఎమ్మెల్యే గంటా

## రూ. 15.65 కోట్లతో ప్రతిపాదనలు

## 4 కోట్లతో రెండు ఈటర్స్ జోన్లు



విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : నగర వాసులతో పాటు విశాఖ వచ్చే పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని బీచ్ ప్రాజెక్టులు డిజైన్ చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ, సాగర్ నగర్, రుషికొండ ప్రాంతాల్లో ఈటర్స్ జోన్ల ప్రతిపాదనలను జీవీఎంసీ అధికారులు గురువారం ఎమ్మెల్యేకు వివరించారు. 15.65 కోట్లతో సాగర్ నగర్ బీచ్ లో 800 మీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. సాగర్ నగర్, రుషికొండలలో ఒక్కోటి రూ.2 కోట్లతో రెండు ఈటర్స్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ నిధుల్లో రూ. 50 లక్షల చొప్పున కేంద్ర ప్రభుత్వం అందించనుంది. అలాగే ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా రూ.9 కోట్లతో 20 ఎకరాల్లో ప్రతిపాదించిన బీచ్ సుందరీకరణ పనుల ప్రతిపాదనలకు తుది ఆమోదం రావాల్సి ఉంది. పర్యాటకులను ఆకట్టుకునేలా, విశాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సుందరీకరణ పనులు ఉండాలన్నారు. సుందరీకరణ పనులు, ఈటర్స్ జోన్లకు సంబంధించిన డిజైన్లకు అవసరమైతే మార్పులు చేయాలని గంటా పేర్కొన్నారు. ఈటర్స్ జోన్ల ప్రతిపాదిత ప్రాంతాలను స్వయంగా సందర్శిస్తానని చెప్పారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి రాజు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

### రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : ప్రాజెక్టు పరిధిలో జరగాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, సాధ్యసాధ్యాలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు అన్నారు. స్థానిక రైవాడ అతిథి గృహంలో గురువారం ప్రాజెక్టు పరిధిలోని సాగునీటి సంఘాల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనరులు కాపాడుకొని ప్రతి రైతుకు సాగునీరు అందించడానికి కలిసి పని చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బండార సత్యనారాయణమూర్తి సహకారంతో రైవాడ జలాశయం, సాగునీటి కాలువలు, చెరువులు అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్ట్ అభివృద్ధికి ఒక పైసా విడుదల చేయకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పోలవరం నీరు విశాఖకు వచ్చిన వెంటనే 15 వేల ఎకరాలతో పాటు అదనపు 6వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. వారం రోజుల్లో సాగునీటి సంఘాల పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ బొడ్డు ఉమాదేవి, జలాశయం డిఈ ఆర్. సత్యం నాయుడు , సాగునీటి సంఘాల అధ్యక్షులు, టిడిపి నాయకులు కొమర బాబురావు, దొగ్గ దేముడు నాయుడు, రెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి జనసైనికుడు ఆర్థిక సహాయం



చీడికాడ అస్త్రం ప్రతినిధి: చీడికాడ మండలం తుని వలస గ్రామంలో రామాలయం నిర్మాణానికి జనసేన పార్టీ తరఫున గంటల రామారావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి కృష్ణ, గుమ్మడి సంతోష్, గుమ్మడి శ్రీరామ్,గుర్రుపోటు రామ్మూర్తి నాయుడు, రాము, సత్తిబాబు,వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఇంత చక్కటి కార్యక్రమానికి తన సొంత గ్రామమైన తుని వలస వాస్తవ్యులు గంటలు రామారావు కి అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని, పార్టీని ముందుకు తీసుకెళ్లాలంటే ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయనీ,ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.


## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రం దేవరాపల్లిలో ఆర్యవైశ్య ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ అభివృద్ధికి స్థానిక వర్తకులు గుండు రాంబాబు గుండు ఈశ్వరరావు సోదరులకు 20 వేల రూపాయలు గురువారం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ధన సహాయం చేసిన వారికి అభినందనలు తెలిపారు మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఏటువంటి సహాయం చేయాలన్న తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పెద్దాడ వెంకటరమణ సంఘ సభ్యులు కొల్లూరు పైడిశెట్టి వెచ్చ రమేష్ పసుమర్తి విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఉన్నారు.

## డ్వాక్రా గ్రూపు కుతప్పుడు లెక్కలతో నోటీసులు





APGVB
Registered Notice
అప్పు చెల్లింపుటకై నోటీసు
తేది:05-03-2025

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు
MUNCHINGPUTTU
Munchingputtu villag
VISAKHAPATNAM District
ANDHRA PRADESH

శ్రీ/శ్రీమతి - Shri MOTHERTHERISA SHG LAXMIP
గ్రామం - KARLAPODOR VI LAXMIPURAM GP
MUNCHINGIPUT MANDAL
VISAKHAPATNAM -531040

మీ ఋణ ఖాతా నంబరు: 73205933986

ఆర్యా/అమ్మా,
మా బ్యాంకు నుండి తేది : 16-07-2024 నాడు గ్రూపు/సంఘం అవసరాల నిమిత్తం తీసుకున్న ఋణం రూ 150000.00 లను TIERED % వడ్డీతో సహా చెల్లించుటకు అంగీకరించియున్నారు. మీరు ఋణ వాయిదాలు సక్రమముగా చెల్లించకపోవడం వలన అనేక పర్యాయములు వ్యక్తిగతంగానూ, ఫోన్ ద్వారాను / నోటీసుల ద్వారా కూడా తెలియపరచినప్పటికీ మీరు స్పందించలేదు. తేది: 05-03-2025 నాటికి మీ అప్పు మొత్తం రూ: 89642.00 (వడ్డీ అదనం). కావున మీరు ఈ నోటీసు అందిన 15 రోజుల లోపల బకాయి పడిన సొమ్ము రూ: 0.00 (వడ్డీ అదనం) చెల్లించని యెడల మీ పైన, మీ హామీదారులు పైన ఇకపై ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే చట్ట రీత్యా చర్యలు చేపట్టవలసి ఉంటుందని తెలియజేయడమైనది. దీనినే తుది నోటీసుగా భావించి పైన తెల్పిన బకాయి వెంటనే చెల్లించగలరు. ఈ రిజిస్టరు నోటీసు ఖర్చుల నిమిత్తం రూ: 59 మీ లోను ఖాతా కు ఖర్చు రాయబడినది.

ఇట్లు,
మీ విశ్వసనీయులు,
శాఖాధికారి
MUNCHINGPUTTU
P.V.D.N. SURESH,
ID - 3495 OS - II

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : డ్వాక్రా గ్రూపు కుతప్పుడు లెక్కలతో నోటీసులు పంపి భయభ్రాంతులకు గురిచేస్తున్న గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని లక్ష్మీపురం సర్పంచ్ కొర్రాత్రినాథ్ డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా.త్రినాధ్ మాట్లాడుతూ లక్ష్మీపురం పంచాయితీ కార్లపొదొర్ గ్రామం శ్రీ మధర్ థెరిస్సా ఎస్.హెచ్,జి గ్రూప్ వారికి గత ఏడాది(1,60,000/-)ఒక లక్ష అరవై వేల రూపాయలు రుణాలు మంజూరు చేసి 90,000/-వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని,అందులో 66,000/-బ్యాంకులో తిరిగి చెల్లించడం జరిగిందని,మరల 30,000/- రూ వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందని,దీనికి తేది:05/03/2025 నాటికి 89,642.00 రూ,వడ్డీ అదనం చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ నోటీసు పంపిస్తే గ్రూప్ సభ్యులు భయాందోళనకు గురియ్యారని దీంతో గురువారం బ్యాంక్ మేనేజర్ తో కలిసి సరిచేయమని వెలితే ఏ మేనేజర్ గ్రాంట్ చేశారు, ఏ కేసీయార్ డబ్బులు ఇచ్చారు,ఏ తేది,సంవత్సరం ఇచ్చారని మీకు ఏమిటి సమాధం అన్ని తిక్కమక్క ప్రశ్నలు అడిగి ఇబ్బందులు పెట్టారని తెలిపారు,సాధారణ గ్రూప్ సభ్యులకు కూడా గతంలో దుర్బసలాడారని సమాచారం ఉందనీ,ఇలా తప్పుడు లెక్కలతో నోటీసులు పంపిభయభ్రాంతులకు గురిచేస్తు,బ్యాంక్ లో వెలితే కస్టమర్స్ తో దుర్భాషలాడుతున్న మేనేజర్ పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాను,లేదంటే బ్యాంక్ ముందు ధర్నా చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ప్రతి రైతు నీటినిలువ గుంతలు తీసుకోవాలి

### ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమ దేవి

చీడికాడ అస్త్రం ప్రతినిధి: ప్రతి రైతు తమ పొలంలో నీటి నిలువ గుంతలు తీసుకోవాలని ఉపాధి హామీ పథకం అనకాపల్లి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ పూర్ణిమ దేవి అన్నారు. గురువారం చీడి కాడ మండలం లోని కోనాం పంచాయతీ గుంటి గ్రామంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్ పూర్ణిమ దేవి, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ అదనపు ప్రోగ్రాం అదికారి అల్లు గంగ నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ పాత్రుడు, ఫీల్డ్అసిస్టెంట్ అప్పలనాయుడు, ఉపాధి హామీ పనిచేస్తున్న పారం పాంట్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు పనికి 6 గంటలకు వచ్చేటట్లు %శ్రీ శ్రీ% గంటలకు పని ముగింపు చేసే విధంగా చూడాలని. రోజు వారీగా 300 రూపాయలు వేతనం వచ్చే విధంగా పనిచేయమని, ప్రతి ఒక్కరూ 100 రోజులు పూర్తి చేసుకోమని సూచించారు. ఆర్ఓఎఫ్ పట్టాలున్న వారికి %శ్రీ%50 రోజులు పూర్తి చేసుకోమని,ప్రతి ఒక్క రైతు పొలాల్లో ఫారం పాండ్స (నీటి నిల్వ గుంటలు) తవ్వుకోవాలని భూగర్భ జలాలు పెంపొందించి భూములకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇదిరైతుకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.







## వృధాగా పోతున్న త్రాగునీరు. అధికారులు పట్టించుకోరు

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి కొయ్యూరు మండలంలోని రాజేంద్రపాలెం గ్రామ సచివాలయం సమీపంలో వాటర్ పైప్ లీకే కావడంతో రెండు రోజుల నుంచి మంచినీరు వృధాగా పోతుందని స్థానికులు గురువారం తెలిపారు. పైపు నుంచి నీరు లీకు అవడం వలన మురుగునీరు నిలువ ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అలాగే పైపు నుంచి నీరు లికై పోవడంతో ఇళ్లకు వెళ్లే కుళాయిలు నీరు రావడం తగ్గినది. దానివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అధికారులు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## పరీక్ష అట్టలు పంపిణీ చేసిన డాక్టర్ తేడబారికి సురేష్


జి మాడుగుల అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం జీ.మాడుగుల మండలం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల(బాలికలు)లో పదో తరగతి పరీక్షలు రాయబోయే 80 మంది విద్యార్థినిలకు డాక్టర్ వైయస్సార్ టి ఎస్ ఆర్ చారిటబుల్ చైర్మన్ డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలు మంచి ఫలితాలు ఫలితాలు సాధించి పాఠశాల కు,మీ గ్రామాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.పరీక్షల సమయం కాబట్టి మానసికంగా ధృఢంగా ఉండాలని, ఎక్కువగా నీరు తాగాలని, ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజ,మాజీ ఎంపీపీవెంకట గంగరాజు,రామరాజు ప్రధానోపాధ్యాయురాలు పి సుభద్రమ్మ,జె. తెల్లబాబు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 7-3-2025



# "బేటీ బచావ్ బేటీ పడావ్" కార్యక్రమానికి పదేళ్లు

## అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్



అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: బాలికా విద్యను ప్రోత్సహించడంతోపాటు లింగ వివక్షను రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సూచనల మేరకు, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనకాపల్లి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ జిల్లా కలెక్టర్ కు లేఖ వ్రాశారు.బాలికల అభ్యున్నతి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం అమలు ద్వారా దేశవ్యాప్తంగా లింగ వివక్ష శాతం తగ్గి జిల్లాల స్థాయిలో ఇప్పుడు బాలిక శాతం మెరుగైందని, ఎంపీ పేర్కొన్నారు. ఆడపిల్లలను రక్షించడం, ఆడపిల్లలను చదివించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సంకల్పంతో జిల్లాలో అవగాహనా సదస్సులతోపాటు, గర్భధారణకు ముందు, జనన పూర్వ రోగ నిర్ధారణ పద్ధతులు, మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ 1971 ల విధి విధానాలు, బాధ్యతలపై అదేవిధంగా మహిళలకు చెందిన కేంద్రీకృత చట్టాలపై, భారతీయ న్యాయ సం హిత లోని మహిళా నిబంధనలపై ఆశా, అంగన్వాడి, ఏ.ఎన్.ఎం. ఉద్యోగులకు ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక అవగాహన, ప్రచార సదస్సుల నిర్వహణ ఈ కార్యక్రమంలో భాగమని సి.ఎం. రమేష్ అన్నారు.ఆడపిల్లల మనుగడ, రక్షణతోపాటు, మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా నిర్వహించే ఈ వేడుకలలో అనకాపల్లి జిల్లాలో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని, జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ కోరారు.



## వితంతులు, వృధాప్య పింఛన్లు పునరుద్ధరణ చేయాలని వినతి

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి : మండలం లోని కరిముఖి పుట్టు సచివాలయం పరిధిలో జర్రెల పంచాయతీకి చెందిన పింఛన్ లబ్ధిదారులు సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం పి భీమరాజు,వి లైకోన్ మాట్లాడుతూగతంలో భర్త చనిపోతే భార్యకు ఒక నెల రోజుల్లోనే వితంతు పెన్షన్ ఇచ్చేవారు కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెల కావస్తున్న ఒక వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదన్నారు. పంచాయతీ పరిధిలో వితంతులు 6 మంది ఉన్నారనీ, వయోవృద్ధులు వృధాప్య పించన్దారులు పదిమంది ఉన్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆరులైనటువంటి పింఛన్దారులకు పింఛను ఇప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కె హరివందు,ఎన్ పరుశురా%శీ%,పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మనక్ కు ఎంపికైన కాశీపురం విద్యార్థులు




దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : ఇన్స్పైర్ మనకు పోటీలకు కాశీపురం విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం ఉన్నత పాఠశాల విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే విధంగా 2024ь 25విద్యా సంవత్సరానికి గాను నిర్వహించే ఇన్స్పైర్ మనక్ పోటీలకు కాశీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు నక్క హరిప్రియ, తయారుచేసిన " అన్ మెన్న్డ్ పెట్రోల్ బంక్ ప్రాజెక్టు " మరియు" పోలిపల్లి ప్రదీప్ " తయారుచేసిన " జెస్టర్ బేస్డ్ వైర్లెస్ రోబోట్ గేమింగ్ ప్రాజెక్టు" జిల్లా స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి బి టి సుందరి తెలిపారు.ఈ ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థినీ విద్యార్థులను, వారికి సలహాలను అందించిన సైన్స్ ఉపాధ్యాయిను లు రాయవరపు రామలక్ష్మి, బి.పూర్ణిమా గార్లను మండల విద్యాశాఖాధికారులు పడాల దాస్, ఉషారాణి,గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ ఆదిరెడ్డి సింహాచలం నాయుడు, పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు ఆదిరెడ్డి వరలక్ష్మి, గ్రామ పెద్దలు, మరియు పాఠశాల సహాయ ఉపాధ్యాయులు కొట్టాన రాంబాబు మాస్టారు తదితరులు అభినందించారు.

## పిల్లి సత్యనారాయణ కుటుంబీకులను పరామర్శించిన ఎంపీపీ

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : ఎటువంటి మనిషికైనా, ఏటువంటి కుటుంబానికైనా కష్టాలు తప్పవని, అటువంటి సమయంలోనే గుండె నిబ్బరం అవసరమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.ఇటీవల మృతి చెందిన మండలంలోని రేవల్ల గ్రామానికి చెందిన పిల్లి. సత్యనారాయణ కుటుంబాన్ని గురువారం సాయంత్రం ఎంపీపీ రమేష్ పరామర్శించారు. మృతుడు సత్యనారాయణ భార్య లక్ష్మి, కుమారులు వసంత్ కుమార్, శ్రీను లను ఎంపీపీ రమేష్ బాబు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సామాజిక పెన్షన్ తదితర అర్హత కలిగిన ఎటువంటి సాయానికైనా తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ రమేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేంద్ర, బూరుగు. కుశల, మాజీ సర్పంచ్ కొండపల్లి దేవుడు, టిడిపి నేత మట్టపర్తి. అప్పలరాజు పాల్గొన్నారు.



# దొడ్డవరంలో అక్రమ నిర్మాణంపై తాసిల్దార్ కు ఫిర్యాదు

## ఆదివాసి జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు" అశోక్ లాల్"

కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి: మండలంలో మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామంలో రామాలయాన్ని ఆనుకొని దేవుడు స్థలాన్ని కబ్జా చేసి గ్రామస్తులు నడిచేందుకు రహదారి లేకుండా శాశ్వత నివాసంకొసం నిర్మాణపు పిల్లర్స్ తీయిస్తున్న గిరిజనేతరుడుపై తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆదివాసి జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు అశోక్ లాల్ తెలిపారు. గురువారం దొడ్డవరం గ్రామస్తులతో కలసి తాసిల్దార్ ఎస్ కె వి ప్రసాద్ కు గిరిజనేతరుడు అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అశోక్ లాల్ మాట్లాడుతూ గ్రామస్తులు అందరికీ ఉపయోగపడే స్థలాన్ని కబ్జా చేసి దొడ్డవరం గ్రామంలో గిరిజనేతరుడైన తంటేపు రెడ్డి వీర్రాజు అనే వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ఇటువంటి నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై చర్యలు చేపట్టాలని తాసిల్దార్ ను కోరినట్లు తెలిపారు. అయితే ఈ ఘటనపై వీఆర్వో ద్వారా విచారణ చేయిస్తానని తాసిల్దార్ ఎస్ కె వి ప్రసాద్ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకూరి లక్ష్మి జనుమూరి శ్రీను మడపల వెంకటేష్ వంజరి సంకురమ్మ పాల్గొన్నారు.





## నర్సీపట్నంలో యువతకు టెక్ మెట్ ఇన్స్టిట్యూట్ ప్రారంభం

రోలుగుంట అస్త్రం ప్రతినిధి: నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లిలో టెక్ మెట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ను గురువారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ టెక్ మెట్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కావడం యువతకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇన్స్టిట్యూట్లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్తో పాటు వివిధ ప్రముఖ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.గతంలో సి ఎం చంద్రబాబు బొడ్డేపల్లిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలను సమకూర్చి యువతకు శిక్షణ కల్పించారు.ఆ శిక్షణ పొందిన ఎంతో మంది యువతీ యువకులు మంచి ఉద్యోగాలను పొందారని వివరించారు.యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ఇన్స్టిట్యూట్ను ప్రారంభించిన మేనేజ్మెంట్ డైరెక్టర్ మల్ల నాగేశ్వరరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు నాయుడు,మాజీ కౌన్సిలర్ రెడ్డప్ప నాయుడు,దాసు, దశరథ్,టిడిపి నాయకులు,యువత పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహాల సర్వే పనులు వేగవంతం చేయాలి

### భారతీయ జనతా పార్టీ అరుకు నియోజకవర్గ కన్వీనర్ శెట్టి రాజు



అనంతగిరి అస్త్రం ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జన్మన్ సాధారణ గృహాల సర్వే పనులు వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ అరుకు నియోజకవర్గ కన్వీనర్ శెట్టి రాజు కోరారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సాధారణమైన జన్మన్ గృహాల గిరిజన ప్రాంతంలో అన్ని కులాల వారికి వర్తింప చేస్తుందని ప్రతి గ్రామ సచివాలయం సిబ్బంది ప్రజలందరికీ అవగాహన పరచాలని, గ్రౌండింగ్ అయిన పనులు వేగవంతం చేయాలని గృహాల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడాలని హౌసింగ్ అధికారులనుకోరారు.నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్లకుసంబంధించిన బిల్లులు అప్లోడ్ చేసి చెల్లింపులు సత్వరమే జరిగేలా చూడాలన్నారు. ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిర్మాణాల పురోగతికి సంబంధించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

# మృతుడు కుటుంబానికి అండగా ఉంటా విజయ్

రోలుగుంట అస్త్రం ప్రతినిధి : మండలంలోని సుబ్బారాయుడుపాలెంలో గత నెల 28న లారీలో మరణించిన మాతు నాయుడు కుటుంబానికి అన్యాయం జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గురువారం మాతు నాయుడు కుటుంబ సభ్యులు కుమార్తె సుశీల, సుర్ల రాజబాబుకు కలిసి తగిన న్యాయం చేస్తానని భరోసా నిచ్చారు.కేసు నమోదు చేసిన పట్టణ ఎస్ఐ ఉమామహేశ్వర్ రావుతో ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరగాలని ఆయన సూచించారు.కుమార్తె సుశీలమ్మకు ధైర్యం చెప్పి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరిగేలా చూస్తానని విజయ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబంతో పాటు శృంగవరం పార్టీ అధ్యక్షుడు కులబాల బాపిరాజు తదితరులు ఉన్నారు.



6
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 7-3-2025

# సచివాలయాలను అకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో







## ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలను వేగవంతం చేయాలి.

## నిర్లక్ష్యం చేస్తే మూల్యం తప్పదు. ఎంపీడీవో ఏవివి కుమార్.

అనంతగిరి,అస్త్రం ప్రతినిధి: అనంతగిరి మండలంలోని ఎంపీడీవో ఏవివి కుమార్ పలు గ్రామ సచివాలయాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం 4 గ్రామ సచివాలయం సందర్శించి నివేదిక సమర్పించవలసిన సందర్భంగా మొదటగా ఎగువ శోభ గ్రామ సచివాలయం సందర్శించారు సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయో లేదా విషయంపై అరా తీశారు. సిబ్బందితో ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలపై కార్యాలయం పని వేళల్లో సుముఖత ఫీల్డ్ మూవ్మెంట్ రిజిస్టర్ తప్పనిసరి అని సూచించారు. నిర్లక్ష్యానికి శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతగిరి గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేశారు .సిబ్బంది పనితీరుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇకపై క్లస్టర్ విధానంలోనే గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ ప్రధాన సర్వేలు చేయవలసి ఉంటుందని దీనికి సంబంధించి క్లస్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. అన్ని సర్వేలు సంబంధిత ఉద్యోగి మాత్రమే చేయాలని సూచించారు. కార్యక్రమంలో అనంతగిరి ఎగువ శోభ గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థినీలకునేరాలపై అవగాహన

## పోలీస్ స్టేషన్ సందర్శించిన విద్యార్థులు

చోడవరం అస్త్రం ప్రతినిధి : నేరాలు, చట్టాలపై అవగాహన కోసం గురువారం చోడవరం ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్.ఐ.లు నాగ కార్తీక్, జోగారావు లు విద్యార్థులుకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, మహిళల భద్రత పై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియచేసారు. అలాగే ప్రజలకు పోలీసులు అందించే సేవలు, పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం శ్రీనివాస కళ్యాణ మండపము లో ఈనెల 8న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు వరకు డా. బి.ఆర్ అంబేద్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖలోని గీతం ఆసుపత్రి నిర్వహణలో వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులకు ఉచితంగా బి.పి, షుగర్, ఈ.సీజీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కావున ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

# పోలీసుల అదుపులో నకిలీ రైల్వే డి ఆర్ ఎం ఉద్యోగి

విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: తాను రైల్వే ఉద్యోగిని అంటూ అనేక మందిని మోసం చేస్తూ బురిడీ కొట్టిస్తూ డబ్బులు కాజేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని కటకటాల పాలు చేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.విశాఖపట్నం లో గత కొంత కాలం గా సోము బాబు అనే అతను రైల్వే ఉద్యోగిని అని చెప్పుకొని రైల్వే ఉద్యోగాలు, డి ఆర్ ఎం కార్యాలయంలో ఏసీ లు టీవీ అతి తక్కువ ధరలు లో ఇస్తానని అక్కయ్యపాలెం, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, ఎలమంచిలి, దువ్వాడ, గ్రామాల్లో ప్రజలను మోసం చేసి బురిడీ కొట్టిస్తున్నాడన్నారు, అతని వలలో చిక్కుకున్న వారికి అనుమానం రాకుండా డిఆర్ఎం తీసుకు వెళ్లేవాడని, వారిని బయట కూర్చోబెట్టి వెనక గుమ్మం నుండి తప్పించుకుంటూ తిరుగుతున్నాడన్నారు. తాను లోకో పైలట్ ఉద్యోగిని అంటూ గుర్తింపు కార్డు చూపిస్తూ జనాలను మోసం చేస్తున్నాడని, బాధితులు రైల్వే పోలీసులు సమాచారం ఇవ్వగా సీసీటీవీ ఫుటేజ్ లో అతనిని గుర్తుపట్టిన పోలీసులు అతడిని విశాఖపట్నం టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.



# గొలుగొండ,కృష్ణదేవిపేట స్టేషన్లు ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ






గొలుగొండ అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: గొలుగొండ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్,కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా,స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి,వాటి పురోగతిపై గొలుగొండ ఎస్సై రామారావు,కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావులకు అవసరమైన సూచనలు అందించారు. స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉంచిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకుని,వాటికి సంబంధించిన కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు.అలాగే ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు(డైనమిక్ చెకింగ్)నిర్వహించాలని స్పష్టం చేశారు.అలాగే ఏజెన్సీ ముఖద్వారం అయిన కృష్ణదేవిపేట స్టేషన్ కు త్వరలో వాహనాన్ని మంజూరు చేస్తానని ఎస్పీ అన్నారు.దీని ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి గంజాయిని అరికట్టడానికిఉపయోగపడుతుందని అన్నారు.అలాగే,గంజాయి అక్రమ రవాణా సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలనే విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు,ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో పోలీసులు తరచూ పర్యటించి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గొలుగొండ,కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ లను నూతన భవనాలను జిల్లా ఎస్పీ సందర్శించి,భవనం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.అధికారులకు,సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమలలో జిల్లా ఎస్పీతో పాటు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ,

గొలుగొండ,కృష్ణదేవిపేట ఎస్సైలు ఎం.రామారావు, వై.తారకేశ్వరరావు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

## రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుతాం : హోంమంత్రి వంగలపూడి అనిత

గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంలో కూటమి ప్రభుత్వం సహించేదే లేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్తో డ్రోన్లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు.

# శ్రీవారి అన్నప్రసాదంలో మసాలవడ

## లాంఛనంగా ప్రారంభించిన టిటిడి



**తిరుమల:** శ్రీవారి దర్శనానికి తిరుమలకు వెళ్లే భక్తులు అన్నప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరిస్తారు.. ఇప్పుడు శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం మరో శుభవార్త చెప్పింది.. తిరుమలలో భక్తులకు ఉచితంగా అందించే అన్నప్రసాదంలో మసాలా వడను చేర్చింది. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ ప్రసాదం అందించే కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే శ్రీవారి అన్నప్రసాద మెనులో మసాలా వడను చేర్చింది టీటీడీ.. అవి ఇప్పటి వరకు కొంతమందికే అందుతుండగా.. గురువారం నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి తెచ్చారు..ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తాను టీటీడీ చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, అన్నప్రసాద మెనూలో భక్తులకు అదనపు వస్తువును వడ్డించే ఆలోచనను ముందుకు తెచ్చాను అన్నారు.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆయన ఆ ఆలోచనకు అంగీకరించి ఆమోదించారని గుర్తుచేసుకున్నారు.. ఆలయ నిర్వహణలో ఇప్పటికే అధిక నాణ్యత గల పదార్థాలతో భక్తులకు అన్నప్రసాదాలను అందిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు వడ్డించే వడల తయారీలో పప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా మరియు సోంపులను ఉపయోగిస్తారని వెల్లడించారు.. అన్న ప్రసాద కేంద్రంలో ప్రతిరోజూ ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు సుమారు 35,000 వడలను భక్తులకు వడ్డిస్తారని.. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచుతామని పేర్కొన్నారు..ఇక, ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ వెల్లడించారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. తాను టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక అన్నప్రసాదం మెనూలో అదనంగా ఒక పదార్థం పెట్టాలని ఆలోచన నాకు కలిగింది.. నా ఆలోచనను సీఎం దృష్టికి తీసుకెళ్లాను, ఆయన అంగీకారంతో.. గారెలను ఇవాళ ప్రవేశపెట్టాం.. నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలను మా అధికారులు వడ్డిస్తున్నారు.. ప్రతీ రోజు ఉదయం 10:30 నుండి సా 4 గంటల వరకు ప్రతిరోజు 35 వేల గారెలను భక్తులకు వడ్డిస్తాం.. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి, భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు.